# ప్రభుత్వ ఆసుపత్రిలో సజావుగా సేవలు అందాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/ముత్తారం/ మంథని :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రతిరోజు సుమారు 250 మంది ఔట్ పేషంట్ సేవలు అందుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ ఓపి సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య అధికారులకు సూచించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను రాయాలని , అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆటంకం లేకుండా మంచి వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 27 మే, 2025 | పేజీలు : 08


### చినికి చినికి గాలి వానలా కాంగ్రెస్ బిఆర్ఎస్

# ప్రోటోకాల్ వివాదం

* ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం
* ఇరువర్గాలపై పోలీసుల లాఠీ చార్జ్
* కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య ప్రోటోకాల్ వివాదం చినికి, చినికి గాలి వానలా ఘర్షణ వాతావరణానికి దారితీసింది. సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నేతలు దూసుకెళ్లే ప్రయత్నం చేయగా, బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోగా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల నేతలు సవాళ్లకు ప్రతి సవాళ్లు విసురుకుంటూ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో పెట్టాలని బిఆర్ఎస్ నేత సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేసిన సందర్భం ఈ ఘర్షణకు దారి తీసింది. ఒకవైపు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆ నాయకుని ఫోటో పెట్టాల్సిందేనని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్ దీనితో కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరువర్గాలకు నచ్చచెప్పి ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. పరిస్థితి చేయి దాటడంతో ఇరు వర్గాలపై పోలీసులు లాఠీచార్జి చేశారు. అయినా ఇరు వర్గాల మధ్య ఘర్షణ అదుపులోకి రాకపోవడంతో ఇరు పార్టీల నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## బాక్సింగ్ పోటీలకు ఎంపికైన అభినయను అభినందించిన కలెక్టర్..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పి.అభినయను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి అభినందించారు.ఈ నెల 24 నుంచి 26 వరకు మంచిర్యాల ఎఫ్ఏసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్,సబ్ జూనియర్ యూత్ బాక్సింగ్ పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన ఏడుగురు బాక్సర్లు పాల్గొన్నారు.ఇందులో పి.అభినయ(5457 వెయిట్ కేటగిరీ),ఎ.కీర్తన(4648 కేటగిరీ),శ్రావణి(6467 కేటగిరీ) బంగారు పతకాలు,సిహెచ్.నక్షత్ర(80+ వెయిట్ కేటగిరీ) కాంస్య పతకం సాధించారు.పతకాలు గెలుచుకున్న అభినయ,కీర్తన జూన్ 4 నుంచి 7 వరకు గోవా రాష్ట్రం మపునలో జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్ 17 బాలికల బాక్సింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి,బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం... రైతు కంట కన్నీరు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** రోహిణి కార్తెలో రోకళ్లు పగలే ఎండలు వస్తాయి, కానీ ప్రస్తుతం అకాల వర్షాల కారణంగా, ఐకెపి సంఘాల కాటా ఆలస్యం, సకాలంలో లారీలు అన్‌లోడ్ చేయని కారణంగా వరి ధాన్యం పండించిన రైతు కంట కన్నీరు వస్తుంది. నిజామాబాద్ జిల్లాలో ఈ సీజన్లో 12 లక్షలు పెట్టి టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది. ఇందులో ప్రభుత్వం వారు మే మాసం మూడవ వారం వరకు 8.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేయడం జరిగింది. ఇంకా ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ లలో 3.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉంది. రోహిణి కార్తెలో ఎవరు ఊహించని అకాల వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఇంకా కాటా వేయకుండా ఉన్న ధాన్యం వర్షానికి మొలకలు ఎత్తుతున్న సందర్భాలు కనపడుతున్నాయి.

**బాల్కొండ మండలం,**
**చిట్టాపూర్ గ్రామం**

ఐకెపి వారు చిట్టాపూర్‌లో ఇంతవరకు కొనుగోలు కేంద్రం పెట్టలేదు. మేమంతా ఆర్మూర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌కు తీసుకొని వచ్చి కాంటాలు పెట్టుకోవాల్సి వస్తుంది. అకాల వర్షాల కారణంగా మా వడ్లు తరచు మొలకలు వచ్చాయి. రైస్ మిల్లర్లు కాంటాకి ఐదు నుంచి పది కేజీలు తగ్గిస్తామంటున్నారు. ఒక దఫా కలెక్టర్‌కు సైతం చిట్టాపూర్‌లో ఐకెపి కొనుగోలు సెంటర్ పెట్టండని అభ్యర్థించడం జరిగింది.

**ఆర్మూర్ బక్కన్న:** ఆర్మూర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో వారం క్రితం కాటాలైతక్షిట్ వచ్చినటువంటి నాకు సకాలంలో లారీలు నుండి ధాన్యం అన్‌లోడ్ చేయని కారణంగా వర్షానికి బస్తాలు తడిచాయి. మిల్లర్లు కాంటాకి 5 నుంచి 8 కేజీలు తగ్గించి ఇస్తామంటున్నారు, ఇదేమి కర్మ.

**గంగారెడ్డి రైతు:**మెప్మా వారిచే కాటా వేసి 68 బస్తాలను రైస్ మిల్‌కు పంపిస్తే రైస్‌మిల్లర్ ప్రతి బస్తాకు ఐదు కిలోల పైబడి తగ్గిస్తామంటున్నారు. అకాల వర్షాల వల్ల జిల్లా యంత్రాంగం సకాలంలో స్పందించని కారణంగా రైతు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవానికి మంత్రి సీతక్క..

**ప్రజాపక్షం/ముధోల్ :** మండలంలోని బ్రాహ్మన్ గాం గ్రామ పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవానికి నేడు(మంగళవారం) రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంత్రి కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జులు పాల్గొననున్నట్లు తెలిపారు.అదేవిధంగా పార్టీ పదాధికారులు,మాజీ సర్పంచ్‌లు,జడ్పీటీసీలు,కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి ఒక్కరూ,కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మోడల్ రవాణా శాఖ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు జిల్లా ఆర్టీఏ మెంబర్ సురేష్ మంథనిలో వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీఏ ఆఫీస్ వెహికల్ ట్రయల్స్ కోసం వచ్చే వారికి సరిపోవడం లేదని పేర్కొన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని సురేష్ చెప్పారు.

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.రైతు రుణమాఫీ,భూ సమస్యలు,ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు,వైద్యం,విద్య తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు,సీఎం ప్రజావాణి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిష్కారం వచ్చిన ప్రతి దరఖాస్తుపై వివరాలు రిమార్కుల విభాగంలో నమోదు చేసి,దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని సూచించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని,వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగించాలని తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో సీజినల్ వ్యాధులపై వైద్య శాఖ ప్రజలకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి,ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బడిబాట..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బీర్నంది జడ్పీఎస్ఎస్ పాఠశాల హెచ్ఎం జీవీల్వీ ప్రసాద్ కోరారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఎర్వచింతల్,కొలాంగూడ గ్రామాల్లో హెచ్ఎం జీవీల్వీ ప్రసాద్ ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులను గుర్తించి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో నిష్టాతులైన ఉపాధ్యాయులు ఉంటారని,విద్యార్థుల భవిష్యత్ కు ప్రభుత్వ విద్య ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు,దుస్తులు,నాణ్యమైన మధ్యాహ్న భోజన వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను,బడీడు పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగన్న,ప్రకాష్,విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్‌ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని ప్రయాణ ప్రాంగణ ఆవరణలో జిల్లా సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రయాణీకులకు ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు నాటకాలు పాటల రూపంలో వివిధ సామాజిక అంశాలపై విలువైన సందేశాలు అందించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదని సూచించారు. యువత ఆన్‌లైన్ మోసాల బారిన ఎక్కువగా పడుతున్నారని సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ఏదైనా మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ఆటో డ్రైవర్లు ప్రయాణీకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి



**ప్రజాపక్షం/బోధన్:** నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు వినతి పత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేసిన రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలన్నారు. మార్కెట్లో నకిలీ విత్తనాల అమ్మకాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగయ్య, రాజేశ్వర్, గంగాధర్, గోపాల్, పోశెట్టి, సుల్తాన్ సాయిలు పోశెట్టి పాల్గొన్నారు.


# అవినీతి సిడిపిఓపై చర్యలకు డిమాండ్..

## సిఐటియు అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గత సంవత్సరంలో ఆగస్టు 17వ తేదీన ఖానాపూర్ సిడిపిఓ అవినీతికి పాల్పడిందని అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆధారాలతో సహా సమర్పించిన చర్యలు తీసుకోవడం లేదని సోమవారం కలెక్టరేట్లో ఫిర్యాదుల విభాగంలో మరోసారి కలెక్టర్ కు అంగన్వాడి యూనియన్,సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేవారు.ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి బొమ్మెన సురేష్,అంగన్వాడీ యూనియన్ ఉపాధ్యక్షులు గంగామణి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లను వేధింపులకు గురి చేస్తూ వాస్తవాలను చెప్పినందుకు కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, ఇలాంటి సిడిపిఓ ను వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరగా దర్యాప్తు పూర్తయి ఐసిడిఎస్ కమిషనర్ కు సిఫార్సు చేశామని,త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.ప్రజాపక్షం దినపత్రికలో వాస్తవ కథనాలు రాస్తే విలేకరిపై కూడా సెక్టార్ కు ముగ్గురుని అంగన్వాడి టీచర్లతో కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తున్నారుని,రాజకీయ నాయకులు,అధికారుల అండదండతోని సిడిపిఓ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని,ఆమెపై ఐసిడిఎస్ కమిషనర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఖానాపూర్ సిడిపిఓపై అధికారులు విచారణ చేపట్టిన చర్యలు తీసుకోకపోవడంతో అంతర్యం ఏంటని ప్రశ్నించారు.మళ్లీ నిర్మల్ జిల్లా కేంద్రంలో నే పోస్టింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం తెలిసిందని,అలాగే జరుగుతే పెద్ద మొత్తాన అంగన్వాడి కార్యకర్తలతో ఆందోళ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అనురాధ,కమల తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ లో దొంగతనం.. రూ.50వేల సొత్తు చోరి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ శివారులోని ఇస్తార్ల తయారీ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సుమారు 50వేల విలువ గల సొత్తు చోరికి గురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులోని నితిన్ పేపర్ ప్లేట్స్ తయారీ దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు దుకాణం షట్టర్ ను ధ్వంసం చేసి అందులో గల 10వేల విలువ సిగరెట్ లు, 2వేల నగదు, పేపర్ మిషన్ డై లు ఎత్తుకెళ్లారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. క్లూస్ టీం వేలి ముద్రలు సేకరించారు. ఈ చోరి ఘటన సీసీ కెమెరాలో నిక్షిప్తం అయ్యింది.

# ఇందిరమ్మ ఇల్లు పేదవారికీ మంజూరు చేయాలంటూ వినతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ పథకం ఇళ్లను పేదవారికి మాత్రమే మంజూరు చేయాలని ఆర్థికంగా స్థిరపడిన వారికి మంజూరు చేయకూడదని 13వ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహ్మద్ అక్బర్ నవాజుద్దీన్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా 13వ డివిజన్‌లో కొంతమంది రాజకీయ నాయకులు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఇళ్ల మంజూరు జాబితాలో తమకు అనుకూలమైన అభ్యర్థులను సిఫారసు చేస్తున్నారని ఆర్థికంగా స్థిరంగా వ్యక్తులు కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనాన్ని పొందటానికి ప్రయత్నిస్తున్నారని దీంతో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మంజూరు చేయబడిన జాబితాలో చాలామంది నిరుపేద పేర్లు లేవని కాబట్టి రాజకీయ నాయకులు సిఫారసు చేసిన వారి పేరు తొలగించి ప్రయోజనాలు కేవలం పేద ప్రజలకు చెందేలా చూడాలని మంజూరు చేయబడిన జాబితాపై విచారణ చేసి అవసరమైన తగు చర్యలు తీసుకుని పేద ప్రజలను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మాధవి, పద్మ, పార్వతి, నీలా పాల్గొన్నారు.

# పత్రికల్లో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి...

## సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి




**ప్రజాపక్షం / ఆర్మూర్ :** జర్నలిస్టులు ప్రజల సమస్యలతో పాటు మంచిని పత్రికల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నవనాథపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు తమ తమ పత్రికల్లో కాన్స్టిట్యూషన్‌లోని చట్టాలను ప్రజలకు వివరించాలన్నారు. అనేకమందికి చట్టాలపై అవగాహన ఉండదన్నారు. వచ్చేనెల 14వ తేదీన ఆర్మూర్ కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడ్డ కేసులు, చిన్న చిన్న కేసులను పరిష్కరించుకోవడానికి ఉపయోగించుకోవాలని కోరారు. నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులిచ్చి సన్మానించడం అభినందనీయమన్నారు. ఉత్తమ విలేకరిగా (ప్రథమ బ హుమతి) సాత్‌పూతే శ్రీనివాస్, ద్వితీయ ఉత్తమ విలేకరిగా ఖోడే మనోహర్, తృతీయ ఉత్తమ విలేఖరిగా గోలి పురుషోత్తం, కన్సోలేషన్ అవార్డు షికారి శ్రీనివాస్, మ్యా కల దినేష్‌లు ఎంపికకాగా శాలువా అవార్డులతో న్యా యమూర్తి శ్రీదేవి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాం ప్రసాద్, కొండి రాం చందర్, చందు, టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్ధెమ్, నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి మహేశ్, కోశాధికారి గోజురు మహిపాల్, సంయుక్త కార్యదర్శులు రాజేందర్, దినేష్, సాంస్కృతిక కార్యదర్శి సూరిబాబు, జర్నలిస్టులు సాత్ పూతే శ్రీనివాస్, గంధం చిరంజీవి, గణేష్ గౌడ్, శ్రావణ్, ఏశ్వని నితీష్, విన్సెంట్, ఇట్టెడి మోహన్ రెడ్డి, చరణ్ గౌడ్, అజీమ్, అశోక్, గోలి పురుషోత్తం, గంగామోహన్, షికారి శ్రీనివాస్, సామ సురేష్, బారడ్ గణేష్, గట్టడి అరుణ్, లిక్కి శ్రావణ్, ముఖేష్, పోహర్ కిరణ్ జ్ఞాపికలతో సన్మానించారు.

# బైక్ అదుపుతప్పి యువకుడు మృతి..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం గోసంపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రాహుల్ అనే యువకుడు మృతి చెందాడు.ఖానాపూర్ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపిన ప్రకారం కడం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నిరటి రాహుల్ అతని స్నేహితుడు కార్తీక్ తో కలిసి జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల్ ఓబులా పూర్ గ్రామం కి వెళ్ళి తమ సొంత గ్రామానికి తిరిగి వస్తుండగా గోసంపల్లె మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి రోడ్ పక్కన ఉన్న పొదల్లో కి దూసుకెళ్లింది.అలా వెళ్ళడం తో రాహుల్ అదుపు తప్పి కింత పడి అక్కడికక్కడే మృతి చెందాడని,అతని స్నేహితుడు కార్తీక్ కి తీవ్ర గాయాలు అయ్యాయని మెరుగైన చికిత్స కోసం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిర్మల్ తీసుకెళ్లారని,అదే విధంగా రాహుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించామని,రాహుల్ తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

# ఘనంగా బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/బోధన్:** సాలూరా మండలంలోని మందర్నా గ్రామంలో బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందర్న గ్రామ మాజీ సర్పంచ్ సాలూర మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రావుబ గంగాధర్ ఆధ్వర్యంలో గ్రామ కురుమ సంఘం నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ఎడపల్లి మండల అధ్యక్షులు కొలా ఇంద్రకరణ్, యువ నాయకులు సంగ్రామ్ పటేల్, బోధన్ నియోజకవర్గం కుర్మ సంఘ పెద్దలు, గ్రామ పెద్దలు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అంబులెన్స్ పైలెట్లు ప్రాణ రక్షకులు

**ప్రజాపక్షం/కోటగిరి:** అంబులెన్స్ పైలెట్లు ప్రాణ రక్షకులని పోతంగల్ మండల బిజెపి నాయకులు అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జాతీయ పైలెట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు అంబులెన్స్ పైలెట్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక్క ఫోన్ కాల్ రాగానే వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రుల ప్రాణాలను పైలెట్లు కాపాడటంతో ఎంతోకృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పైలెట్లు పాల్గొన్నారు.

# మీడియేషన్ సెంటర్ స్థల పరిశీలన చేసిన డిఎల్ఎస్ఏ అధికారులు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** సామాజిక న్యాయం, అందరికి న్యాయం అందించాలన్న లక్ష్యంతో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ పనిచేస్తుందని డిఎల్ఎస్ఏ ప్రతినిధి శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం చంద్రశేఖర్ కాలనీ నల్ల పోచమ్మగుడి ప్రాంగణంలోని మీడియేషన్ సెంటర్‌ను పరిశీలించారు. నిజామాబాద్ పట్టణంలో గతంలో మూడు మీడియేషన్ సెంటర్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జివిఎన్ భరతలక్ష్మి ప్రారంభించారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో సామాజిక న్యాయాన్ని అందించాలనే లక్ష్యంతో మీడియేషన్ సెంటర్లను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో మీడియేషన్ సెంటర్ నిర్వాహకులు వినీల లా విద్యార్థిని, రమేష్ రిటైర్ట్ లెక్చరర్, రఘు, ఉమామహేశ్వర్లు పాల్గొన్నారు.

# సింగరేణి క్రీడాకారులను అధికారికంగా సన్మానించాలి



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో సింగరేణి క్రీడాకారులను యాజ మాన్యం అధికారికంగా సన్మానించాలని ఐఎన్‌టియుసి సెక్ర టరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్‌ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, సంస్థ 2024, 25 సంవత్సరానికి చెందిన 11 ఏరియాల నుంచి 58 మంది కార్మికులు జాతీయ స్థాయిలో క్రీడా, కళా రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించి సింగరేణికి పేరు తెచ్చారని తెలిపారు. వీరిని జూన్ 2, 2025న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అధికారికంగా సన్మానించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉత్తమ కార్మికులు, ఉద్యోగులు, అధికారులను ఘనంగా సన్మానించి, వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, తోటి ఉద్యోగులకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మెడల్స్ సాధించిన వారికి ఇటీవల యాజమాన్యం నగదు ప్రోత్సాహక బహుమ తులు ప్రకటించినప్పటికీ, అధికారిక గౌరవం కూడా అవసర మని యాజమాన్యాన్ని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్‌రావు, సిహెచ్ భీమ్ రావ్, గరిగ స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చాట్ల అశోక్, పలువురు బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ..

ప్రజాపక్షం/లోకేశ్వరం : రాజుర లోని ప్రాథ మిక పాఠశాలలో సోమవారం రోజున విద్యార్థు లకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.అనం తరం విద్యార్థుల తల్లిదండులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు నాణ్యమైన విద్య తోపాటు ఉచిత పుస్త కాలు,ఉచిత దుస్తులు అందజేయడం జరుగు తుందని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్య క్రమంలో ఐకెపి సీసీ మధరాని అన్నపూర్ణ గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ విడుదల..

ప్రజాపక్షం/నేరడిగొండ : తెలంగాణ జర్నలి స్టుల ఫోరం 25 వసంతాల రజతోత్సవ సభ పోస్టర్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,చేతుల మీదుగా ఆయన నివాసంలో సోమవారం ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఈ నెల 25న జలవిహార్ లో తలపెట్టిన 25 వాసం తాల రాజతోత్సవ సంబరాలను జిల్లా నుండి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున వచ్చి జయ ప్రదం చేయాలని వారు పేర్కొన్నారు.

## కాండ్లి గ్రామంలో ఈజీఎస్ గ్రామసభ



ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలం లోని కాండ్లి గ్రామంలో ఏపీడి నాగవర్ధన్,గ్రామ స్తుల సమక్షంలో ఈజీఎస్ పనుల్లో భాగంగా రైతులు పశువుల షెడ్లు,గొర్రెల షెడ్లు కోళ్ల షెడ్లు,ఇంకుడు గుంతలు,బాతూలు ప్రభుత్వం ద్వారా నిర్మించుకోవాలని అలాగే వ్యవసాయ భూముల్లో పామ్‌యిల్ చెట్లు,కొబ్బరి చెట్లు పెంచుకునేందుకు రైతులకు సమాచారం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,యువజన అధ్యక్షులు షఫీ,గంగయ్య,సునీల్ పంచాయతీ సెక్రెటరీ నారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ సాయన్న,గ్రామ స్తులు రైతులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు అస్వస్థతకు గురైన బాలికలు

ప్రజాపక్షం/దిలావర్పూర్ : అక్కా చెల్లెలు పిడు గుపాటుకు గురైన ఘటన దిలావర్పూర్ మండ లంలోని గుండంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల మేరకు గుండ్ల రాము కుమార్తె ఆకాష్(7),గుండ్ల లక్ష్మ ణ్ కుమార్తె జ్యోతి(8) ఆడుకుంటుండగా పిడు గు పడింది.పిడుగుపాటు ధాటికి స్పృహ కోల్పో యిన చిన్నారులను గమనించిన స్థానికులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ ద్వారా నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# నకిలీ విలేకరుల పై చర్యలు తీసుకోవాలి

### టియుడబ్ల్యుజె(ఐజెయు) ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి వినతి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలో చలామణి అవుతున్న నకిలీ విలేకరు లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం టియుడబ్ల్యు జె(ఐజెయు)ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,డిపిఆర్‌ఓ విష్ణుకు వినతి పత్రం సమర్పించారు.ఈ సంద ర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య మాట్లాడుతూ జిల్లాలో సోషల్ మీడియా,వెబ్సైట్ ప్రకారం వార్తలను ప్రచురితం చేస్తూ నకిలీ విలేకరులు బ్లాక్ మెయిల్ కు పాల్పడుతు న్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్పందించిన జిల్లా ఎస్పీ త్వరలోనే నకిలీ విలేఖ ర్లను గుర్తించి వారిపై కేసులను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం జిల్లా కలె క్టరేట్ కార్యాలయంలో డిపిఆర్‌ఓ విష్ణుకు నకిలీ విలేకరు లపై చర్యల కొరకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్ముల అశోక్,కోశాధికారి వాకులాభరణం ప్రశాంత్,జిల్లా సంయుక్త కార్యదరిశ జల్లా మనోజ్ కుమార్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్ శర్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు రవికుమార్,సభ్యులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల కోసం గుసూల్ ఖానా, ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలి..

### హమారా సహారా యూత్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కి వినతి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పట్టణం లోని ముస్లిం సోదరుల కోసం,ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారి కోసం గుసూల్ ఖానా తోపాటు చివరి మజిలీ కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని హమారా సహారా యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ కు సోమవారం రోజున కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ..ముస్లిం జనాభా అధికంగా ఉండటంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి స్థిరపడి,కొంతమంది వేరే పనులు చేసుకుంటూ ఉన్న సందర్భంలో ఎవరైనా చనిపోతే వారికి సంబంధించిన కార్యక్రమాలు చేయడంలో ఇబ్బం దులు ఏర్పడుతున్నాయి.కొంతమంది అద్దె ఇంట్లో ఉంటున్న తరుణంలో వారికి అక్కడ తగిన సౌకర్యాలు కల్పించ లేకపోతున్న వైనాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చొరవ తీసుకొని గుసూల్ ఖానా తో పాటు,చివరి మజిలీ కోసం ప్రత్యేక వాహనాన్ని కేటాయించాలని కోరారు. వెంటనే స్పందించిన అడిష నల్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఏర్పాట్లు చేయా లని సూచించడంతో సంబంధిత సంఘ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ స్థాపకులు ఇర్ఫాన్, అడ్వైజరి కమిటీ సభ్యులు సాదిక్ అలీ జుబేర్,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు విన్నర్,ఉపా ధ్యక్షుడు ఈక్రామ్,అజీమ్, మోసిన్,అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

### జిల్లా కోశాధికారి నరసయ్య, మండల అధ్యక్షుడు రాజేశ్వర్..



ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండల కేంద్రంలో జల్ జంగల్ జమీన్ వివాదంతో రజ కర్ల గుండెల్లో పరుగులు ఎక్కించిన పోరాట వీరుడు కొమరం భీం విగ్రహావిష్కరణ 27.05.25 మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క,స్థానిక ఎమ్మెల్యే రామా రావు పటేల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు జిల్లా కలెక్టర్ అభిలాస అభినవ్ నాయక్ పోడ్ రాష్ట్ర పెద్దలు జిల్లా పెద్దలు రానున్నారని మండలంలోని ఆయా రానున్నారని మండలంలోని ఆయా గ్రామాల నాయక్ పోడ్ సంఘ పెద్దలు యువకులు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా నాయక్ పోడ్ సంఘ పెద్దలు కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గంగాధర్ జగదీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 28న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల తుది జాబితా

ప్రజాపక్షం / తిర్యాణి : రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల తుది జాబితాను ఈ నెల 28వ తేదీన ప్రకటిం చనున్నట్లు ఎంపిడిఓ మల్లేష్ తెలిపారు. పథకానికి సంబంధించి లబ్ధి దారుల సిబిల్ స్కోర్ పరిశీలన జరుగుతోందన్నారు. మండల ప్రత్యేక అధికారి రమాదేవి ఆధ్వర్యంలో లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఈ నెల 28వ తేదీన మండల అభివృద్ధి కార్యాలయంలో ఉంచు తామని ఆయన తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆదేశాల అనంతరం జూన్ 2న లబ్ధిదారులకు చెక్కులను అందజేసే ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రతీ మొక్కను సంరక్షించాలి : ఎంపిడిఓ



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : నర్సరీల్లో ప్రతీ మొక్కనూ సంర క్షించాలని కాగజ్‌నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ అన్నారు. సోమ వారం కుమ్రం భీం జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని రేగులగూడ, కోసిని,చింతగూడ నర్సరీలతో పాటు కోసిని గ్రామంలోని సంపదవా నాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కోట ప్రసాద్ మాట్లాడుతూ మొక్కల పెంపకంపై తగు జాగ్రత్తలు తీసుకో వాలని, మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించా లని తెలిపారు. నర్సరీ నిర్వాహణలో నిర్లక్ష్యం వహించకుండా మొక్కల ఎదుగుదలకు జీవామృతం వాడడంతో పాటు మొక్కల సంరక్షకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల్లో మొక్కల పై ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు తగు సూచ నలు చేశారు. అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వర్షాకాలం నాటికి సిద్ధం చేసి మొక్కలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపిడిఓ వెంట ఏపిఓ రమేష్, కార్య దర్శులు సలీం, హరీష్ ఉన్నారు.

## బిసి రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాపక్షం / జన్నారం : బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రాం మోహన్‌కు బిసి సంఘాల నాయకులు వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, జన్నారం మండల అధ్యక్షులు గూడ అశోక్, బాదంపెల్లి మాజీ ఎంపిటిసి కాసెట్టి లక్ష్మణ్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురు షోత్తం, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, చీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం స్థలం పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రూరల్ నియోజకవర్గం డిచ్‌పల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కావటంతో సోమవారం డిచ్‌పల్లి, నడ్పల్లి శివారులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం కోసం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అన్ని రకాలుగా అన్ని వసతులు ఉండేటట్లు డిచ్‌పల్లి, నడ్పల్లి శివారులో స్థలాన్ని పరిశీలించారు. భవిష్యత్తులో డిగ్రీ విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేటట్టు భూమి స్థలం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆర్డీఓకు, డిచ్‌పల్లి తహసీల్దార్‌కు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సుమారు 6 ఎకరాలు భూమి ఉందని ఆర్డీఓ ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆర్డీఓ, డిచ్‌పల్లి తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఆర్ఐ సంతోష్, మండల పార్టీ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, ఐసీడీయంయస్ చైర్మన్ తారాచంద్‌నాయక్, మాజీ ఎంపీపీ యాదగిరి, నాయకులు వాసుబాబు, శాంసన్, ధర్మగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## నేటి బిసి సమితి జిల్లా మహాసభను జయప్రదం చేయండి..



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నేటి బిసి హక్కుల సాధన సమితి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా బాధ్యులు వై.ఓమయ్య అన్నారు. సోమవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో బిసి హక్కుల సాదన సమితి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగణనలో కులగణన చేయాలని, బిసిల దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్ పెంచాలన్నారు. రాజకీయంగా, ఉద్యోగాల్లో దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలన్నారు. ప్రయివేటు రంగంలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని తదితర డిమాండ్లతో జిల్లాలో బిసిల సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకోవటానికి జిల్లా బిసి హక్కులసాధన సమితి మహాసభలను నగరంలోని కపిల హోటల్‌లో మంగళవారం మే 27న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు హాజరవుతున్నారన్నారు. కావున బిసి సంఘాల ప్రతినిదులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు టి. చక్రపాణి, పిన్నెల హనుమాండ్లు, కండ్లకోయ గంగాధర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధనకై సమిష్టిగా కృషి చేయాలి

### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్‌ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర రాజీవ్‌గాంధీ హన్మంతు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి సభ్యురాలి విద్యార్హతలు గుర్తిస్తూ నిరక్షరాస్యులుగా ఉన్న వారికి చదవడం, రాయడం నేర్పించాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సెర్ప్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సమగ్ర శిక్ష వయోజన విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇందూరు అక్షరలక్ష్మి పేరుతో రూపొందించిన యాప్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సోమవారం ఐడీఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ కిరన్‌కుమార్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. నిరక్షరాస్యులుగా గుర్తించబడిన వారికి అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యావంతులు స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అదే విధంగా పదవ తరగతిలోపు చదువుకున్న వారిని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించటం ఎస్సెస్సీ ఉత్తీర్ణులైన వారిని ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయించటం జరుగుతుందని తెలిపారు. గణాంకాల ప్రకారం జిల్లాలో మహిళల అక్షరాస్యత 55శాతంగా ఉందని, సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అమలు ద్వారా నూటికి నూరు శాతం మహిళ అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నిర్ణీత కాల వ్యవధిని నిర్దేశించుకుని లక్ష్యసాధన కోసం అంకితభావంతో కలిసి కట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. 2026 మార్చిలో జరిగే ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల సమయం నాటికి స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఓపెన్ ఎగ్జామ్స్‌కు సన్నద్ధమయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారలందిస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సాయగౌడ్, ఎపిడి రవీందర్, డీఈఓ అశోక్, డీడబ్ల్యుఓ రసూల్ (బి), డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజశ్రీ, వయోజన విద్యా సంయుక్త సంచాలకులు గోవింద్‌రావు, స్వయం సహాయక మహిళా సమాఖ్య ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అల్లాడుతున్న రైతులను ఆదుకోండి

### భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షానికి అల్లాడుతున్న రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అన్నారు. సోమవారం ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్‌కు అకాల వర్షాల కారణంగా రైతులను ఆదుకోండని, తడిసిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయండని మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని జిల్లా వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం తెలుస్తుందని అన్నారు. ఇందులో ఎనిమిది లక్షల పైచిలుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందని మిగతా మూడు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా మార్కెట్లో ఉందన్నారు. అకాల వర్షాల కారణంగా మూడు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయక, వారు తీసుకొనని కారణంగా రైతులు పండించిన ధాన్యాన్ని వర్షార్పణం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్‌గా దీనిపై స్పందించి మూడు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్షణం ఐకెపి ద్వారా కొనుగోలు చేయించి ఎలాంటి తరుగు లేకుండా రైతుల నుండి దాన్యం కొనుగోలు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా బాధ్యులు పోతన్‌కర్ లక్ష్మి నారాయణ, రైతు సంఘం నాయకులు నూతుల శ్రీనివాస్, రైతులు భూమేష్, నరేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు వినయ విధేయతలు పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే ధన్‌పాల్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** విద్యతో పాటు వినయ విధేయతలు పెంపొందించుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కిషన్ గంజ్ ఆర్యవైశ్య పట్టణ సంఘంలో నిర్వహించిన ద్వితీయ ప్రతిభ పురస్కారం అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనాయణ విచ్చేసి మాట్లాడారు. పిఎం మోడీ అగ్రవర్ణాలలో ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఉద్యోగావకాశాలకు ఉపయోగపడేలా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ తీసుకరావటం గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. అగ్రవర్ణ కులాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం, ఆరోగ్యం కోసం విద్యతో పాటు క్రీడలు యోగ కళా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థులు ఈ రోజుల్లో ఎక్కువ సెల్‌ఫోన్‌కు బంధీలు అవుతున్నారని దాని ద్వారా బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించి నగదు పురస్కారాలు అందించామన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌గుప్తా, లిఖిత్‌గుప్తా, రాఘవేందర్ గుప్త, ముక్క కిరణ్, శివప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా అందరూ కట్టుకోవాలి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన పథకం ద్వారా సామాన్య ప్రజలకు ఇన్సూరెన్స్ ద్వారా 60 సంవత్సరాల లోపు మరణించిన వారికి రెండు లక్షల రూపాయలు లబ్ది చెకుర్నుందని సారంగాపూర్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవిత బీమా కట్టిన వారికి వర్తిస్తుందని తెలిపారు.సారంగాపూర్ మండలంలోని ధని గ్రామానికి చెందిన పంబాల లక్ష్మి,కొప్పుల సాయన్న,పోట్య గ్రామానికి గున్నాల లక్ష్మి,కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించారు.వారి పేరిట ఎస్బిఐ బ్యాంకులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన స్కీం కట్టడంతో వారికి రెండు చేతుల మీదుగా కుటుంబ సభ్యులైన నామినిగా ఉన్నావారికి చెక్కులు అందజేశారు.

# కార్యకర్తలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి సునీల్ కుమార్



**ప్రజాపక్షం/మోర్తాడ్:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్, బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకులు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల సమస్యలను తీర్చి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని సూచించారు. తాను ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీని నమ్మి వేల మంది ఓట్లు వేశారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రజలు ఎంతో ఆశిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైనే ఉందన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్యకర్తలు ఏకాభిప్రాయంతో గ్రామ, మండల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరి మేలు కొరుకుంటుందని, ఆ దిశగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్న సమయంలోనే భారీ వర్షాలకు వరి ధాన్యం తడిసిపోయిందని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ మేరకు అధికారులకు స్పష్టంగా ఆదేశాలు ఉన్నాయని, రైతులు అధైర్యపడవద్దని, ఇంకా ఇప్పటికి కొనుగోళ్లు ఆగలేదని సునీల్ కుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలు తరువాత వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని, బోనస్ కూడా అందుతుందని తెలిపారు. ప్రజలకు త్వరితగతిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుతున్నాయని, ప్రజలంతా ప్రభుత్వం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నీ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అనుబంధ సంఘాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన రెడ్డి సంఘం ప్రతినిధులు



**ప్రజాపక్షం/రామడుగు:** మండలంలోని వెదిర గ్రామ శ్రీవినాయక రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కరీంనగర్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా శ్రీ వినాయక రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు భవనం నిర్మాణం పనుల కోసం నిధులు కేటాయింపు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణ రెడ్డి, మాజీ ఎంపిపి వంచ సుదర్శన్‌రెడ్డి, శ్రీ వినాయక రెడ్డి సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంచ రాజిరెడ్డి, రాళ్లబండి సంతోష్‌రెడ్డి, వెదిర రెడ్డి సంఘం అధ్యక్షుడు వంగల భూమిరెడ్డి, రెడ్డి గౌరవ అధ్యక్షులు రాళ్లబండి శ్రీనివాస్ రెడ్డి, సంఘం ప్రతినిధులు రాళ్ల బండి గోపాల్ రెడ్డి, బి రెడ్డి ప్రేమ్‌సాగర్ రెడ్డి, వంచ కృష్ణా రెడ్డి, రాళ్లబండి ప్రభాకర్ రెడ్డి, వంగల సంతోష్ రెడ్డి, వంచ వెంకట్‌రెడ్డి, వంగల లక్ష్మారెడ్డి, రాళ్లబండి రాంరెడ్డి, వంచ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల అబద్ధపు ప్రచారం సర్కారుకు తగదు

**ప్రజాపక్షం/గంగాధర:** సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని రాష్ట్ర ప్రభుత్వం అబద్దపు ప్రచారం చేయడం తగదని, తద్వారా మనోవేదనకు గురిచేసి సర్పంచులను ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మి రాజం(సాగర్) అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులను ఎంబి రికార్డు చేసి గ్రామ పంచాయతీ, ఎస్ఎఫ్‌సి, జనరల్ ఫండ్ ద్వారా మాత్రమే బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కానీ ఎస్‌డిఎఫ్ ద్వారా సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని అబద్దపు ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌డిఎఫ్ ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్లు మాత్రమే వారు చేసిన పనులకు బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందని, జిల్లాలో రెండు వేల ఎస్‌డిఎఫ్ చెక్కులు పెండింగ్‌లో ఉంటే కేవలం తొమ్మిది చెక్కులు మాత్రమే విడుదల చేసిందన్నారు. మిగిలిన చెక్కులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. అప్పులతో ఒత్తిడికి గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని , లేని పక్షంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సర్పంచుల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేచినేని నవీన్‌రావు, వేముల దామోదర్, ఎండి నజీర్ హుస్సేన్, శ్రీమల్ల మేఘరాజ్, జిల్లా నాయకులు మడ్లపల్లి గంగాధర్, రామిడి సురేందర్, ముక్కెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, పంజాల అంజన్న, పొట్టాల కనకయ్య తదితరులున్నారు.

## 'టాక్ ఆఫ్ ది టౌన్' రెస్టారెంట్‌ను ప్రారంభించిన సింగర్ మధుప్రియ



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ బైపాస్‌రోడ్‌లో గల టాక్ ఆఫ్ ది టౌన్ రెస్టారెంట్‌ను ప్రముఖ సింగర్ మధుప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి వాతావరణంలో కుటుంబ సమేతంగా వచ్చి నాణ్యమైన రుచికరమైన వంటలు ఆస్వాదించాలనే ఉద్దేశ్యంతో ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. స్వయంగా ఇక్కడి వంటకాలను రుచి చూశానని, హైజెనిక్‌గా, హోమ్లీ టేమ్లీ చాలా బాగున్నాయన్నారు. ప్రతి ఒక్కరికీ ఈ రెస్టారెంట్‌లో ఒక ప్రత్యేక అనుభూతి కలుగుతుందన్నారు. కరీంనగర్‌లో ఇలాంటి ప్రాంగణం ఉండడం గర్వకారణమన్నారు. టాక్ ఆఫ్ ది టౌన్ రెస్టారెంట్ అభివృద్ధి చెంది ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నిర్వాహకుడు సాయి సుమంత్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా విచ్చేసి మంచి రుచికరమైన భోజనాలను ఆస్వాదించే విధంగా తమ రెస్టారెంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. రెస్టారెంట్‌లో ఇండియన్ చైనీస్, పలు రకాల వెరైటీలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలో జీలుగ విత్తనాలను అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ అన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి 95 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు (పచ్చిరొట్టె ఎరువు) 3 కేంద్రాలైన తనుగుల ప్రాథమిక సహకార సంఘం, అగ్రిస్ రైతు సేవా కేంద్రం కొత్తపల్లి, డిసిఎంఎస్ ఆబాది జమ్మికుంట ద్వారా పంపిణీకి సిద్దంగా ఉంచడం జరిగిందని తెలిపారు. జీలుగు విత్తనం అవసరమున్న రైతులు వారి భూమి పట్టా పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ కాపీలతో సంబంధిత ఏఈవోను సంప్రదించి అనుమతి తీసుకోవాలని కోరారు. ఒక్క జీలుగ బస్తా 30 కిలోల విత్తనం ఉంటుందని, 3 ఎకరాలకు సరిపోతుందని పేర్కొన్నారు. ఒక బస్తా 50 శాతం రాయితీపై రూ.2138లకు అందుబాటులో ఉందన్నారు. రానున్న మూడు రోజుల్లో అదనంగా 100 క్వింటాళ్ల జీలుగ అందించడం జరుగుతుందని, రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఆబాది జమ్మికుంట డీసీఎంఎస్ కేంద్రం నుంచి రైతులకు జీలుగ బస్తాలను జమ్మికుంట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## పిల్లలు తినే తినుబండారాల తయారీ కేంద్రంపై అధికారుల తనిఖీలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంటలో ఒక ప్రముఖ వ్యాపార కేంద్రం ద్వారా సుమారు 6 మండలాలకు చిరు వ్యాపారం నిత్యం జరుగుతూనే ఉంటోంది. ఈ క్రమంలో జమ్మికుంటలోని కొత్తపెల్లిలో గత 25 సంవత్సరాల నుంచి చిరు కిరాణాషాపులలో దొరికే చిన్నపిల్లలు తినే లడ్డూలు, చేగోడీ, కారా, రసగుల్లా లాంటి మొదలైన తినుబండారాలు తయారు చేసే పాండు పరిశ్రమపై ఫిర్యాదు రాగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్‌రెడ్డి తన బృందంతో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరిశ్రమకు రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ లైసెన్స్ లేదని తెలిపారు. నాసిరకం పథార్థాలు వాడుతూ తినుబండారాలలో రకరకాల రంగులను కలిపి వాడుతున్నారని పేర్కొన్నారు. ఇది వరకు వాడిన నూనె తిరిగి మళ్లీ వాడుతున్నారని, ఈ పథార్థాలు తినడం వల్ల అనేక వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. తయారు చేసే కొన్ని పథార్థాలను వారి వెంట తీసుకెళ్లి వాటిని పరీక్షించి అనంతరం పరిశ్రమ యజమానిపై చట్టపరమైన చర్య తీసుకుని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో 'బండి' చిత్రపటానికి వినతి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్‌లో కొత్తపల్లి నుంచి జమ్మికుంటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మాణం ప్రారంభించి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు స్టేషన్‌లో ఆపాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్బంగా యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ సజ్జు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్‌లు మాట్లాడుతూ కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి ఒకసారి నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును ప్రతి రోజు నడిపించాలని కోరారు. పలు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను దక్షిణ్ అప్ అండ్ డౌన్, దానాపూర్, నవజీవన్, గ్రాండ్ ట్రంక్ లాంటి ఇతర రైళ్లను జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్‌లో ఆపాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు రోమాల రాజ్‌కుమార్, పాతకాల రమేష్, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై లాఠీచార్జి హేయమైన చర్య

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం కెటిఆర్ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటో పెట్టాలని బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారని, సిరిసిల్లలో ఉన్న కెటిఆర్ క్యాంపు ఆఫీస్ ఎమ్మెల్యే కార్యాలయం కాదని, అది కేవలం ఎమ్మెల్యే కోసం నిర్మించుకున్న గృహమేనని అన్నారు. శాసనసభ్యులు నిర్మించుకున్న ఇంటిలో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటో ఎలా పెడతారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేయడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

## ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** తమపై తప్పుడు ప్రచారం చేసి తమ భూములను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని సోమవారం బాధితుడు ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామానికి చెందిన అస్తపురం పోచయ్యకు సంబంధించిన సర్వే నెంబర్ 126/డి/1లో ఎకరం ఐదు గుంటలు, సర్వే నెంబర్ 16/7లో 14 గుంటల భూమిని 1984లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ భూమిలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు తెలిపారు. గత ప్రజావాణిలో గ్రామానికి చెందిన అస్తపురం సమ్మయ్య అనే వ్యక్తి ఈ భూమి తన తండ్రికి చెందినదని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈవిషయంపై రెవెన్యూ అధికారులు పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## కెసిఆర్ కుటుంబం తీహార్ జైలుకు వెళ్లడం ఖాయం



**ప్రజాపక్షం/కరీంనగర్:** గత పదేళ్ల పాలనలో కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ విచారణ జరుపుతుందని, త్వరలో కెసిఆర్,కెటిఆర్, హరీష్‌రావులు తీహార్ జైలుకు వెళ్లడం ఖాయమని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు గజ్జెల కాంతం జోస్యం చెప్పారు. సోమవారం నగరంలోని ఆర్అండ్‌బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్తుల పంపకాలలో సమన్యాయం చేయాలని అడిగినందుకే కవితను ఇంటి నుంచి బయటకు పంపే కుట్ర జరుగుతోందన్నారు. ఈ కుట్రకు నడుం బిగించింది ఎవరో ప్రజలకు తెలుసని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కెటిఆర్ మాట్లాడే హక్కు లేదన్నారు. కమీషన్లు, స్కాంల కోసమే కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టిందని, తెలంగాణలో అభివృద్ధి కంటే దోపిడీకే పెద్దపీట వేసిందని విమర్శించారు. బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ చేపట్టిన ప్రయత్నాలకు కవిత మద్దతిచ్చారని, కానీ ఇప్పుడు అదే కుటుంబ సభ్యులు ఆమెను దూరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఒకప్పుడు 60 ఎకరాలున్న కెసిఆర్‌కు ఇప్పుడు 600 ఎకరాల ఫాంహౌస్ ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు. దుబాయ్, లండన్, అమెరికా, సింగపూర్‌లలో కెసిఆర్ కుటుంబ సభ్యులకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటలను అమలు చేస్తోందని, హామీలపై నిలబడి ముందుకు సాగుతోందన్నారు. ఈ సమావేశంలో గజ్జెలె ఆనందరావు, క్యాదాసి ప్రభాకర్, సుద్దాల లక్ష్మ ణ్ తదితరులున్నారు.

## మంథని డిపోలో బస్సులు పెంచాలని మంత్రికి వినతి

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని డిపోలో బస్సులు పెంచాలని కోరుతూ సోమవారం సీఐటీయూ నాయకులు మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ప్రయాణికుల అవసరాల దృష్ట్యా కొత్తగా 30 పల్లె వెలుగు బస్సులు తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు గణేశ్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్య దర్శి రాజయ్య, సందీప్ తో పాటు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల స్మశాన వాటికల్లో సౌకర్యాలేవీ?



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాలను నగరపాలక సంస్థలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే విలీనం చేసింది. విలీన గ్రామాల్లో దుర్శేడ్ గ్రామం ఒకటి. అయితే పేరుకు మాత్రమే విలీనం జరిగింది కానీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్శేడ్ వార్డు పరిధిలో ఎవరైనా చనిపోతే అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు కనీస సౌకర్యాలు స్మశాన వాటికలో లేవని గ్రామస్తులు వాపోతున్నారు. అంత్యక్రియల అనంతరం కనీసం స్నానాలు చేయడానికి సైతం ఎలాంటి వసతులు లేవు, మహిళలు, పురుషులకు వేర్వేరుగా స్నానాల గదులు లేకపోగా నీటిని సరఫరా చేసే పైప్ లైన్ చెడిపోయి ఐదు నెలలు గడిచిపోయింది. సదుపాయాలపై అధికారులకు విన్నవించినా పట్టించుకున్న నాథుడే లేడంటున్నారు. స్మశాన వాటికలో విద్యుత్ దీపాలు వెలగకపోగా పిచ్చి మొక్కలు పెరిగి పాములు, తేళ్లు తిరుగుతున్నాయంటున్నారు. స్మశాన వాటిక మొత్తం చెత్తాచెదారంతో నిండి దుర్గంధం వెదజల్లుతోందంటున్నారు. రాత్రి వేళల్లో అంతిమ సంస్కారాలు చేయాలంటే గగనంగా మారుతోంది. వాహనాలను నిలిపి వాటి వెలుతురులో అంతిమ సంస్కారాలు నిర్వహించుకునే దుస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చనిపోతే వారికి అంతిమ సంస్కారం చేయడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని బంధువులు పేర్కొన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి స్మశాన వాటికను బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**సౌకర్యాలు కల్పించాలి**

మాజీ ఉప సర్పంచ్, సుంకిశాల సంపత్‌రావు, దుర్శేడ్ గ్రామాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేసి మౌలిక వసతులు కల్పించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఎవరైనా చనిపోతే అంతిమ సంస్కారాలను జరుపుకోవడంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలి. విలీన గ్రామాలకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా నిధులను కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలి.

## బిజెపి తిరంగ యాత్ర

**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల కేంద్రంలో సోమవారం భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌ను అభినందిస్తు బీజెపి మండల అధ్యక్షులు రెంటం జగదీష్ నాయకత్వంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలు దేశ రక్షణకు చేసిన సేవలను ప్రసంశించారు. యావత్ దేశ ప్రజలు సైన్యానికి కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు కంచర్ల శివ, నాగేంధర్, పాల్గొన్నారు

## ‘గోప ఆధ్వర్యంలో గౌడ విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన గౌడ విద్యార్థిని విద్యార్థులకు గోప రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతిభ పురస్కారాలు 2025 కార్యక్రమం జూన్ ఒకటవ తారీఖు ఆదివారం రోజున వేములవాడ గౌడ భవనంలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ గోప రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం 11 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని గోప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల అమరేందర్ గౌడ్, విక్రుతి లక్ష్మీ నారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 202425 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 540 మార్కులు, ఇంటర్మీడియట్ లో 950 మార్కులు ఆ పైన సాధించిన జిల్లా గౌడ విద్యార్థిని విద్యార్థులు అర్హులని, వారు వారి యొక్క వివరాలను గూగుల్ ఫామ్ ద్వారా కానీ ఈ క్రింద తెలుపబడిన నెంబర్లకు నేరుగా ఫోన్ ద్వారా అమరేందర్ గౌడ్ అధ్యక్షులు 94405 44453, విక్కుర్తి లక్ష్మీ నారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి,89784 94555, పదిరే బాలగౌడ్ కోశాధికారి 94403 04535 నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, గౌడ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

## రెవెన్యూ హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేసిన దుండగలపై చర్యలు



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** మంథని రెవెన్యూ శివారులోని రెడ్డిచెరువు ప్రభుత్వ భూములు కబ్జాకు గురికావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి భూములను రెవెన్యూ అధికారులచే సర్వే చేయించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ మధ్యకాలంలో కొంతమంది కబ్జాదారులు హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేశారు.ఈ విషయంపై కాకర్లపల్లి దళితులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు పాతిన హెచ్చరిక బోర్డులకే దిక్కు లేకుండా పోతే ప్రభుత్వ భూములకు ఎలా రక్షణ ఉంటుందన్నారు.తిరిగి మళ్లీ అట్టి భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ధ్వంసం దుండగలపై చర్యలు తీసుకోవాలని అలాగే కాకర్లపల్లి గ్రామంలోని స్మశాన వాటిక పక్కన కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని భూమి చుట్టూ హద్దులు వేసి అక్కడ కూడా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనవేన పద్మ కొమురయ్య, గ్రామస్తులు గుండారం శ్రీనివాస్, మంథని రామచందర్,బూడిద రవీందర్,మంథని అశోక్, బోసెల్లి గట్టయ్య,మంథని రాజశేఖర్, రాజమ్మ, లక్ష్మి, మౌనిక,నిర్మల, ప్రేమ,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా ఆర్థిక భద్రత కల్పిస్తుంది




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** జీవిత బీమా ఆర్థిక బాధ్యత కల్పిస్తుందనిజీవిత బీమా పై తమవంతుగా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎండి కెఆర్ సి శేఖర్ శరఅన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి బ్రాంచ్ డివో మరియు సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏపీ తెలంగాణలో పెద్దపల్లి బ్రాంచ్ రెండవ స్థానంలో రావడంత రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి తమవంతుగా గ్రామీణ ప్రాంతాల్లో నీ రైతులకు, ఉద్యోగులకు, యువతకు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పై పూర్తిగా వివరాలు తెలియజేయాలని దాంతో పాలసీదారులు గా మారే అవకాశం ఉందని అన్నారు. చాలామందికి అవగాహన లేకనే భీమ చేయించుకోవడంలేదని అన్నారు. ఏ సమయంలో ఏం జరుగుద్దో వారికి తెలియదని దీంతో వారికి అవగాహన కల్పిస్తే వారు తప్పకుండా పాలసీ చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించి భీమా చేయించి పెద్దపల్లి రాంచి రాష్ట్రంలోనే గతంలో లాగా నెంబర్ వన్ బ్రాంచ్ తీసుకురావాలని అన్నారు. అలాగే పలువురు డి ఓ లకు ఎస్ఓలకు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడి శ్రీనివాసరెడ్డి డిజిఎం లు సతీష్ అట్ల సురేష్ డిఎం వెంకట్ రాజాం బ్రాంచ్ మేనేజర్లు మల్లెత్తుల శ్రీనివాస్ యాదవ్ మహేందర్ డి వో లు కొట్టే భూమయ్య బాల శివ ప్రసాద్, జాన్, గాజుల ప్రసాద్ ఎస్ ఓ లు గుజ్జుల రాజి రెడ్డి , జబ్బార్ ఖాన్, గంగాధర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ



**ప్రజాపక్షం/ముత్తారం :** మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కేటాయించిన మూడు లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో పెద్దపల్లి ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రయాణికుల సౌకర్యార్థంగా ఆర్టిసి నూతన బస్టాండ్ నిర్మాణానికి సోమవారం సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,తీగల సత్యనారాయణరావు, గ్రామ శాఖ అధ్యక్షు దాసరి చంద్రమౌళి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంత్రి నియోజక వర్గంలోని ప్రతిపల్లె అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు ఎస్సీ కాలనీలో మూడు లక్షల వ్యయంతో ప్రయాణికుల సౌకర్యార్థంగా మినీ నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు రత్న రవీందర్, కొమురయ్య, శంకర్,రమేష్ తోపాటు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించిందని మంథని గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటి వరకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపల్ శ్రీనాథ్ చెప్పారు.

## బయోమైనింగ్‌తో ఎరువుల తయారీ



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** పట్టణ చివారులో ఉన్న డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో ప్రజల నుండి సేకరించిన చెత్తతో బయోమైనింగ్ చేసి దానితో ఎరువులు తయరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. వారి వెంట డిఈ నాగేశ్వరరావు , ఏఈ తిరుపతి , సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు , ముజీబ్ , బయోమైనింగ్ సిబ్బంది పాల్గోన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక

**ప్రజాపక్షం/సారంగపూర్:** రాష్ట ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ పేర్కోన్నారు జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల పరిషత్ కార్యాలయంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు స్వయం ఉపాధి వ్యక్తిగత రుణాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మే 22 నుండి 29 వరకు కార్పోరేషన్ వారిగా మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో లబ్దిదారుల ఎంపిక లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కృష్ణరెడ్డి, ఏపిఎం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల అబద్ధపు ప్రచారం సర్కారుకు తగదు



**ప్రజాపక్షం/గంగాధర:** సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేయడం తగదని, తద్వారా మనోవేదనకు గురిచేసి సర్పంచులను ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మి రాజం(సాగర్) అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులను ఎంబి రికార్డు చేసి గ్రామ పంచాయతీ, ఎస్ఎఫ్‌సి, జనరల్ ఫండ్ ద్వారా మాత్రమే బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కానీ ఎస్‌డిఎఫ్ ద్వారా సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని అబద్ధపు ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌డిఎఫ్ ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్లు మాత్రమే వారు చేసిన పనులకు బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందని, జిల్లాలో రెండు వేల ఎస్‌డిఎఫ్ చెక్కులు పెండింగ్‌లో ఉంటే కేవలం తొమ్మిది చెక్కులు మాత్రమే విడుదల చేసిందన్నారు. మిగిలిన చెక్కులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. అప్పులతో ఒత్తిడికి గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని , లేని పక్షంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సర్పంచుల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేచినేని నవీన్‌రావు, వేముల దామోదర్, ఎండి నజీర్ హుస్సేన్, శ్రీమల్ల మేఘరాజ్, జిల్లా నాయకులు మడ్డపల్లి గంగాధర్, రామిడి సురేందర్, ముక్కెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, పంజాల అంజన్న, పొట్టాల కనకయ్య తదితరులున్నారు.

## ముగిసిన సరస్వతి పుష్కరాలు

**ప్రజా పక్షం/పెద్దపల్లి /మంథని :** కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు సోమవారంతో ముగిసాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నా నాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుం టున్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా మార్చారు.ఈ సాయంత్రం 7 గంటలకు త్రివేణి సంగమంలో సప్తహా రతులు జరిగాయి. అలాగే పుష్కరాల ముగిం పు సందర్భంగా పూజారు లు చండీ హోమాన్ని నిర్వహించారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందు లు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం పుష్కర స్నానానికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రానున్నారు. అనంతరం ముగింపు వేడుకల్లో పాల్గొని నవరత్నామాల హారతిని దర్శించనున్నారు.పుణ్యస్నానం అనంతరం భక్తులు క్యూలైన్లలో బారులు తీరుతూ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. సరస్వతీ మాత, శుభానం దదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒక వైపు భక్తి భావన, మరో వైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

## తిరుమలాపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రారంభం

**ప్రజాపక్షం/రామడుగు:** మండలంలోని షానగర్ గ్రామంలో తిరుమలాపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కేంద్రాన్ని కంపెనీ చైర్మన్ రవీందర్ రెడ్డి ఆద్వర్యంలో ఏవో త్రివేదిక సోమవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల లబ్దికోసమే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, రైతులు తక్కువ ధరకు దొరికే ఎరువులు, విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాబార్డు ఆద్వర్యంలో సిఎస్‌ఏ ప్రతినిధులు, అకౌంటెంట్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన బూడిద చందు మృతదేహం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామానికి చందిన బూడిద ఎల్లయ్య కవిత దంపతుల పెద్ద కుమారుడు బూడిద చందు (22) అనే యువకుడు గత నెల రోజుల క్రితం దుబాయ్‌కి కూలీ పని నిమిత్తం వెళ్లాడు. గత వారం రోజుల క్రితం తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో అక్కడే దుబాయ్‌లో హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా లోబీపీ అయి హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. వారం రోజుల తర్వాత మృతదేహం ఒగులాపూర్‌కు చేరడంతో కుటుంబ సభ్యులు తీవ్రంగా రోధించారు. చేతికి అంది వచ్చిన కొడుకు మృతిని తట్టుకోలేక తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎలాంటి ఆస్తి పాస్తులు, భూములు లేకపోవడంతో బ్రతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లిన చందు మృతి అత్యంత బాధాకరమని బంధుమిత్రులు, స్నేహితుల రోదనల మధ్య చందు అంత్యక్రియలు ముగిశాయి.



## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సి.లక్ష్మి తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఎన్ టి పి సి నారాశాలపల్లి కు చెందిన ఎస్. ప్రవీణ్ రామగుండం ఎన్టిపిసి నిర్మాణంలో తమ భూములు పోయినందున నాన్న కి ఉద్యోగం ఇచ్చారని, తన తండ్రి కిడ్నీ ఫెయిల్యూర్ కారణంగా జులై 9,2024న మరణించారని, తనకు వారసత్వంగా ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ఇవ్వడం లేదని తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎన్.టీ.పి.సి, వారధి అధికారులకు రాస్తూ విచారణ చేపట్టి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అదుపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం 10వ వార్డు రంగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రజలు నివాస గృహాల సముదాయం మధ్యలో నుండి జియో సెల్ టవర్ తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాలకుర్తి మండలం బిమ్లా నాయక్ తండాకు చెందిన బి.అంజి కుమార్ తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేని కారణంగా రెండు సంవత్సరాలుగా మూసివేసి ఉందని, దీనిని గ్రామ గ్రంథాలయం గా వినియోగించుకొనుటకు అనుమతించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గోవులను అక్రమంగా తరలించేవారిపై దృష్టి సారించండి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలో బక్రీద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించే అవకాశం ఉందని, విచ్చలవిడిగా గోవులను వధించే వారిపై, క్రయవిక్రయాలు జరిపే వారిపై తగిన నిఘా ఉంచాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ సోమవారం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రాబోయే బక్రీద్ సంధర్భంగా గోవులు, దూడలను పశువైద్యుల, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండా, గోవుల ఆరోగ్య పరిస్థితి సమీక్షించకుండానే అక్రమంగా పశువులను వధించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా గో దళారులు, గోమాంస వ్యాపారులు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా పశువులను బలిస్తున్నారని పేర్కొన్నారు. గోవధపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదని, దీంతో ఈ వ్యాపారం చేసేవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై దృష్టిసారించి అక్రమంగా గోవులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## బిఏఎస్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/గంగాధర:** బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బిఏఎస్) విధ్యార్థుల పెండింగ్ నిధులు విడుదల చేయాలని గంగాధర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో విధ్యార్థుల తల్లిదండ్రులు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సత్యం స్పందించి విధ్యార్థుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదలయ్యే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## బ్లూబెల్స్ పాఠశాలలో ముగిసిన వేసవి శిక్షణ తరగతులు




**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో గత నెల 24న ప్రారంభమైన వేసవి శిక్షణ తరగతులలో బాగంగా కరాటే, అబాకస్, హ్యాండ్ రైటింగ్, డ్యాన్స్, భగవద్గీత శ్లోకాలు, ట్రెడిషనల్ గేమ్స్ ముగిసాయని ప్రధానోపాధ్యాయురాలు జంగ సునీత మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో 120 మంది పిల్లలు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సంధర్బంగా పిల్లలకు సర్టిఫికెట్ ప్రధానం చేసి అభినందించారు. ఈ వేసవి శిబిరంతో పిల్లలు మొబైల్, టివికి అంకితం కాకుండా వారి సమయాన్ని మేధాశక్తిని పెంపొందించడానికి ఉపయోగించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ పమేలా సత్పతి సారధ్యంలో నిర్వహిస్తున్నటువంటి వేసవి శిక్షణ శిబిరం విద్య, వినోదాత్మక కార్యక్రమాలలో విధ్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.

## స్వాగతర్యాలీని విజయవంతం చేద్దాం..




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ మందకృష్ణమాదిగ వరంగల్‌కు ఈ నెల వస్తున్న సందర్భంగా స్వాగత ర్యాలీ ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అద్యక్షులు కానపురం లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు.మీడియా మాట్లాడుతూ మాదిగ,ఉపకులాలు అందరు ప్రతి గ్రామం నుండి మహాజనులు కదిలిరావాలని అన్నారు.రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ప్రతి మండలం నుండి కదలి వచ్చి వరంగల్‌కు చేరుకోవాలని సూచించారు.సోమారపు శరవింద్,రాజం,బుజంగం,రాజేష్,దేవయ్య,నర్సయ్య,సతీష్,లక్ష్మణ్, మల్యాల చంద్రన్న,సురేష్,అశోక్,సత్తయ్య,దేవన్న మహజన నాయకులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా ఇసుకను తరలించొద్దు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** నెంబర్ ప్లేట్ లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సుజాత విలేకరులతో అన్నారు.ఇసుకకు అనుమతి అవసరమని అన్నారు.ప్రొసిడింగ్ పత్రాలతో ఇందిరమ్మ ఇళ్ళకు మాత్రమే అనుమతులు తీసుకుని నడపాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటిస్తున్నమని ఇటివల మీడియాలో వచ్చిన వార్త ఆదారంగా నెంబర్ ప్లేట్ వాహనాన్ని నడిపిన ట్రాక్టర్‌ను పట్టుకున్నామని రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు.అంతేకాకుండా మైనర్లు వాహనాన్ని నడిపినట్లైతే క్రిమినల్ చర్యలు సంభంధిత అధికారులు తీసుకుంటారని హెచ్చరించారు.

# ఇలా అతికించారు..అలా చించేశారు!

**ప్రజాపక్షం/మల్లాపూర్:** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు రాజీవ్ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయగా మండల పరిషత్ అధికారి పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా మారింది. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటర్వ్యూలు నిర్వహించి రుణాలు అందించాలని ప్రభుత్వం అధికారులు ఆదేశిస్తే, తూచా తప్పకుండా పాటించాల్సిన అధికారులు సిబిల్ స్కోర్ లేదని దరఖాస్తుదారుల పేర్లను కార్యాలయ గోడలపై అతికించడంతో మండల వ్యాప్తంగా తీవ్ర దుమారాన్ని లేపింది. దీంతో అధికారులు ముందు చూపుతో తమ పైకి రాకుండా రిజెక్టెడ్ పేరులకు బదులు ఇంటర్వ్యూలకు హాజరయ్యే పేర్లను మాత్రమే గోడలపై సోమవారం అతికించారు. ఇలా ఇష్టారీతిన వ్యవహరించడం ఏంటని, ఎంపీడీవోను ప్రజాప్రతినిధులు దరఖాస్తుదారులు, ప్రశ్నించారో లేదో... ఇలా అతికించిన నోటీసులుఅలా కొద్దిసేపటికి చించేశారు. అనంతరం మండల బిఆర్ఎస్ నాయకులు ఎంపీడీవోను కలిసి జిల్లాలో ఎక్కడ లేని విధంగా దరఖాస్తుదారు పేర్లను రిజెక్టెడ్ నెపంతో గోడలపై ఎలా అతికిస్తారని, వారి మనోభావాలను ఇలా తీసే హక్కు మీకుఎక్కడిది అని ఘాటుగానే ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉప ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరిస్తూ సిబిల్ స్కోర్ లేకున్నా ఇంటర్వ్యూలు నిర్వర్తించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చూడాలని కోరారు. కాగా జిల్లాలో ఎక్కడ లేని విధంగా మల్లాపూర్ మండల పరిషత్ లోనే ఈ విధంగా నడుస్తుండడం అనుమానాలతో పాటు స్థానికులను ఆలోచింపచేస్తుంది.



## గుట్రాజ్ పల్లె ప్రభుత్వ భూములకు రక్షణ కరువాయే!

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని గుట్రాజ్ పల్లె గ్రామంలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నారని ఆ గ్రామస్తులు సోమవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు నేరుగా పిర్యాదు చేయడం జగిత్యాల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇంత తతంగాం జరుగుతున్న మండల, గ్రామ స్థాయి అధికారులలో చలనం లేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గుట్రాజ్ పల్లె గ్రామంలో ప్రభుత్వ భూములను ఇష్టారీతిగా కబ్జాలు చేయడం, గుట్టలను, బోరులను చదును చేసుకొని కబ్జాదారులు వారి భూములలో కలుపుకొని వారికి వారే హద్దులు పెట్టుకోవడం జరిగిందని గ్రామస్తులు చెప్తుండడం ఆచార్యానికి గురి చేస్తోంది.

**గుట్రాజ్ పల్లె ప్రభుత్వ భూములకు రక్షణ కరువేయే :** జగిత్యాల రూరల్ మండలంలోని గుట్రాజ్ పల్లె గ్రామంలో ప్రభుత్వ భూములను అక్రమార్కులు కబ్జాలు చేస్తున్నారని ప్రభుత్వం పరిధిలో ఉన్న భూములను చదును చేసి అన్యాక్రాంతం చేస్తున్నారనీ గుట్రాజ్ పల్లె గ్రామంలో 439 సర్వే నంబర్ లోని భూమి, రామాలయం గుడి గుట్ట చుట్టూ 3 నుంచి 4 ఎకరాలు, గుట్రాజ్ పల్లె గ్రామ పొలిమేర గంగాపూర్ రోడ్డు గుట్ట చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమి, మందొటా శ్మశాన వాటిక పక్కన, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గరలోని భూమిని కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాదాపుగా గుట్రాజ్ పల్లె గ్రామంలో 15 నుంచి 20 ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జాలు చేశారని ఆరోపణలు ఉన్న జగిత్యాల మండల, గ్రామ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంపై జిల్లా కలెక్టర్, మాజీ మంత్రికి పిర్యాదు చేసిన గ్రామస్తులు :** జగిత్యాల రూరల్ మండలంలోని గట్రాజ్ పల్లె గ్రామంలో ప్రభుత్వ భూములను అక్రమార్కులు అన్యాక్రాంతం చేస్తున్నారనీ అని ప్రభుత్వ భూమి ఆవరణలో ఉన్న భూములను చదును చేసి అన్యాక్రాంతం చేస్తున్నారని, కావున గుట్రాజ్ పల్లె గ్రామస్తులం అందరు కలిసి ప్రజావాణి లో కలెక్టర్, జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గుట్రాజ్ పల్లె గ్రామంలో ప్రభుత్వ భూములను కాపాడాలని పిర్యాదులో కోరామని గుట్రాజ్ పల్లె గ్రామస్తులు తెలిపారు.

## ప్రజావాణి ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, కోరుట్ల ఆర్డీవో జివాకర్‌రెడ్డి, వివిధ జిల్లా అధికారులు తహాసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**ప్రజాపక్షం/ముస్తాబాద్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చడం విఫలంఅయిందని మోసపూరిత హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో సోమవారం ఎంపీడీవో ఆఫీస్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అర్హులుగా ఉన్న వారికి మొండి చేయి చూపించి. ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని ప్రజల ఆవేదన చెందారు. అనంతరం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎంపిడివో బీరయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మెంగాని మహేందర్, బీజేవైఎం అధ్యక్షుడు జనార్ధన్, కోల కృష్ణ, చిట్నేని శ్రీనివాసరావు, బాద నరేష్, పద్మ, మల్లేశ్వరి, మీసా శంకర్, గోపి, ఊరడి రాజు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మించుకోవాలి



**ప్రజాపక్షం / కోనరావుపేట :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని హౌసింగ్ డిఈ ముజాఫరోద్దీన్ అన్నారు. నిమ్మపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోశారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామంలో 51 మంది లబ్ధిదారులు ఉండగా అందులో ఒక లబ్ధిదారు మానుక లావణ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎన్నిక కాగా ముగ్గుపోసి నిర్మాణానికి ముహూర్తం చేశామని, లావణ్యతో పాటు గ్రామంలోని మిగతా లబ్ధిదారులు కూడా ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం బేస్‌మెంట్ ఒక నెల రోజుల్లో పూర్తి చేసి బిల్లు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత పరిధి, సమయంలో పూర్తి ఇంటి నిర్మాణం చేసుకుంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వచ్చే పూర్తి డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. పేదవారికి ఇందిరమ్మ ఇల్లు జీవిత కలను సహాకారం చేస్తుందని, మంజూరైన ఇందిరమ్మ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గూడ శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుషేక్ ఫిరోజ్ పాషా, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఎండి అజీం పాషా, బాశెట్టి నాగరాజు, హౌసింగ్ ఏఈ సాయి ప్రసన్న, ఏపివో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్యాల మనోజ్ కుమార్, దర్ర రవి, కర్ల రాజేశం, పెంతల శ్రీనివాస్, అవుదూత శ్రీధర్, నాగండ్ల భూమేష్, నరేష్, మహేందర్, రాజశేఖర్, దేవయ్య, సురేష్, ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.

## వేగంగా కొనుగోళ్లు పూర్తిచేయాలి



**ప్రజాపక్షం/ధర్మపురి :** వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా పూర్తిచేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైనాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కేంద్రాలలో తడిసినటువంటి ధాన్యము ఆరబోసి మ్యాచర్ వచ్చిన తర్వాత కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం రవాణా కై లారీల కొరత లేకుండా చూడాలని తెలిపారు. సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేయాలన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్రాలవద్ద హమాలీల సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ మధుసూదన్, జితేంద్ర ప్రసాద్,జగిత్యాల తహాశీల్దార్ శ్రీనివాస్, ధర్మపురి ఇంచార్జి తహాశీల్దార్ సుమన్ ఉన్నారు

## బిఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ హేయమైన చర్య

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** బిఆర్ఎస్ నాయకుల పై పోలీసుల లాటి ఛార్జ్ చేయమైన చర్య అని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నివాస క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడానికి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారని, సిరిసిల్లలో ఉన్న కేటీఆర్ నివాస క్యాంప్ ఆఫీస్ అని, అది ఎమ్మెల్యే కార్యాలయం కాదని, అది కేవలం ఎమ్మెల్యే కోసం నిర్మించుకున్న గృహమేనని అన్నారు. శాసనసభ్యులు నిర్మించుకున్న ఇంటిలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఎలా పెడతారని ప్రశ్నించారు.

## ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేకపోయిందని సంవత్సరంనర కాలంలోనే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్ హాల్ లో మండల నాయకులు కార్యకర్తల తో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి వివరిస్తూ బిఆర్ఎస్ నాయకుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేస్తానని అన్నారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ వికాసం పథకం ద్వారా నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలలో సిబిల్ స్కోర్ పేరుతో దరఖాస్తు దారుల పేర్లను నోటీస్ బోర్డ్ లో పెడుతూ అధికారులు అవమానిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఎంపీడీవో తో మాట్లాడి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వర్తించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వేంపేట నర్సారెడ్డి, మండల అధికార ప్రతినిధి కాటిపెల్లి ఆదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య, రామ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.